నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

సీడాట్‌లో 252 ఇంజినీర్ పోస్టులు

న్యూదిల్లీలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీడాట్), డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 252 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, ఆర్ఎఫ్ ఇంజినీర్, డెవలప్‌మెంట్ ఇంజినీర్, సీనియర్ హార్డ్‌వేర్ డిజైన్ ఇంజినీర్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్, హార్డ్‌వేర్ డిజైన్ ఇంజినీర్, డేటాబేస్ డిజైనర్, సాఫ్ట్‌వేర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్, పీసీబీ డిజైన్ ఇంజినీర్ తదితరాలు.

అర్హత: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంబీఏ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం ఉండాలి.

ఉద్యోగ ప్రాంతాలు: బెంగళూరు, న్యూదిల్లీ.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-06-2023.

వెబ్‌సైట్: www.cdot.in/cdotweb/web/home.php?lang=en

ఆర్మీ పబ్లిక్ స్కూల్-గోల్కొండలో..

హైదరాబాద్‌లోని గోల్కొండకు చెందిన ఆర్మీ పబ్లిక్ స్కూల్ (ఏపీఎస్) 18 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ పోస్టులు.

విభాగాలు: సైకాలజీ, ఇంగ్లిష్, హిందీ, మ్యాథ్స్, సైన్స్, కంప్యూటర్స్, మ్యూజిక్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈడీ/ బీఈఐఈడీ/ డీఈడీ/ డీఈఐఈడీ/ బ్యాచిలర్స్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ.

ఎంపిక: స్క్రూటినీ, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో పాంపాలి.

చిరునామా: ప్రిన్సిపల్, ఆర్మీ పబ్లిక్ స్కూల్, గోల్కొండ.

దరఖాస్తుకు చివరి తేదీ: 15.06.2023.

వెబ్‌సైట్: https://www.apsgolconda.edu.in/

అలిమ్‌కో-కాన్పూర్‌లో 103 ఉద్యోగాలు

కాన్పూర్‌లోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలిమ్‌కో) ఒప్పంద ప్రాతిపదికన 103 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టుల వారీగా ఖాళీలు:

- ప్రోస్థెటిస్ట్ అండ్ ఆర్థోటిస్ట్-33
- ఆడియాలజిస్ట్-41
- ప్రత్యేక అధ్యాపకులు-11
- క్లినికల్ ఫిజికాలజిస్ట్-11
- మెడికల్ ఆఫీసర్-01
- అసిస్టెంట్ మేనేజర్ (ప్లాస్టిక్)-01
- అసిస్టెంట్ మేనేజర్ -మెకానికల్ (న్యూ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్)-01
- అసిస్టెంట్ మేనేజర్ (ట్రైనింగ్)-01
- అసిస్టెంట్ మేనేజర్ (ఏడీ)-01
- జూనియర్ మేనేజర్-01
- ఫైనాన్స్ కన్సల్టెంట్-02

అర్హత: పోస్టును అనుసరించి బ్యాచిలర్స్ డిగ్రీ/ ఐసీడబ్ల్యూఏ/ సీఏ/ బీటెక్/ ఇంజినీరింగ్ డిగ్రీ/ ఎంబీబీఎస్/ మాస్టర్స్ డిగ్రీ/ ఎంబీఏ/ పీజీ డిగ్రీ/ పీజీ డిప్లొమా.

వయసు: 34-45 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా.

చిరునామా: Manager (Administration), Artificial Limbs Manufacturing Corporation of India, G.T. Road, Kanpur - 209217 (U.P).

దరఖాస్తుకు చివరి తేదీ: 15.06.2023

వెబ్‌సైట్: https://www.alimco.in/index

ఐటీబీపీలో హెడ్ కానిస్టేబుళ్లు

ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ).. హెడ్ కానిస్టేబుల్ (మిడ్‌వైఫరీ) పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- హెడ్ కానిస్టేబుల్- గ్రూప్ 'సి' (మిడ్ వైఫ్) (నాన్ గెజిటెడ్ అండ్ నాన్ మినిస్టీరియల్): 81 పోస్టులు

అర్హతలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి, ఆక్సిలరీ నర్సింగ్ మిడ్‌వైఫరీ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 18 నుంచి 25 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రాక్టికల్ ఎగ్జామినేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.07.2023.

వెబ్‌సైట్: https://recruitment.itbpolice.nic.in/

తెలంగాణ గురుకులాల్లో...

తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌తో పాటు ఐఐటీ- జేఈఈ (మెయిన్/ అడ్వాన్స్‌డ్), నీట్ శిక్షణ ఇస్తున్న సీనియర్ ఫ్యాకల్టీకి సహాయంగా పార్ట్ టైం సబ్జెక్ట్ అసోసియేట్ ఖాళీల నియామకానికి ప్రకటన వెలువడింది.

- పార్ట్ టైం సబ్జెక్ట్ అసోసియేట్స్: 113 పోస్టులు

సబ్జెక్టుల వారీగా ఖాళీలు: గణితం- 22, భౌతికశాస్త్రం- 24, రసాయన శాస్త్రం- 21, వృక్షశాస్త్రం- 21, జంతుశాస్త్రం- 25.

అర్హత: మొదటి శ్రేణిలో పీజీ, బీఈడీ. జేఈఈ మెయిన్స్/ అడ్వాన్స్‌డ్, నీట్, ఎంసెట్ శిక్షణకు సంబంధించి బోధన అనుభవం.

జీతం: నెలకు రూ.32,500.

ఎంపిక: రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా.

పరీక్ష ఫీజు: రూ.500.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15.06.2023.

రాత పరీక్ష తేదీ: 25.06.2023. **డెమో/ ఇంటర్వ్యూ:** 30.06.2023.

వెబ్‌సైట్: https://www.tswreis.ac.in/

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

పదితో-3

ఇంటర్‌లో... ఏ గ్రూపు ఎవరికి?

పదో తరగతి తర్వాత ఉన్నత విద్య దిశగా అడుగులేయడానికి ఇంటర్మీడియట్ కోర్సులు దారి చూపుతాయి. మెడిసిన్, ఇంజినీరింగ్, టీచింగ్, లా, ఫార్మా, మేనేజ్‌మెంట్... ఇలా ఏ వృత్తిలోకి వెళ్లాలన్నా ఇంటర్ కూడలి లాంటిది. విద్యార్థులు ఏ రంగంలో ఉన్నత విద్య ఆశిస్తున్నారో నిర్ణయించుకుని, తమ ఆసక్తి, ప్రావీణ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంటర్‌లో గ్రూపు ఎంచుకోవాలి.

దేశవ్యాప్తంగా ఎక్కువ మంది విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లోనే చేరుతున్నారు. భవిష్యత్తులో ఏ వృత్తి/ రంగం దిశగా అడుగులేయాలన్నా ఇంటర్మీడియట్ కీలకం కావడమే ఇందుకు కారణం. జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐటీ-జేఈఈ, నీట్, క్లాట్; రాష్ట్ర స్థాయిలోని ఎంసెట్, ఫైట్‌సెట్, లాసెట్ వీటన్నింటికీ ఏదైనా గ్రూపుతో ఇంటర్మీడియట్ చదవాలి.

తెలుగు రాష్ట్రాల్లో సుమారు 85 గ్రూపు కాంబినేషన్లతో ఇంటర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే మ్యాథ్స్, ఫిజిక్స్; బోటనీ, జువాలజీ; హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్.. వీటినే ఎక్కువ మంది విద్యార్థులు ఎంచుకుంటున్నారు. దాదాపు అన్ని ప్రభుత్వ కళాశాలల్లోనూ పాపులర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పరిమిత సంస్థల్లో.. లాజిక్, మ్యూజిక్, సైకాలజీ, సోషియాలజీ.. సబ్జెక్టులనూ బోధిస్తున్నారు.

ప్రధాన గ్రూపుల్లో...

ఇంటర్మీడియట్‌లో విద్యార్థి చేరిన గ్రూపు ప్రకారం 3-4 సబ్జెక్టులుంటాయి. వీటితోపాటు ఆంగ్లం, మరో భాష ఎంచుకోవడం తప్పనిసరి. ఇంటర్మీడియట్ గ్రూపుల వారీ ఉన్న అవకాశాలు, ప్రత్యేకతలు తెలుసుకుంటే ఎందులో చేరాలో నిర్ణయం తీసుకోవడం తేలిక.

ఎంపీసీ: భవిష్యత్తులో బీఈ/ బీటెక్, బీఆర్క్ కోర్సులు చదవాలని ఆశించేవారు ఇంటర్‌లో ఎంపీసీ తీసుకోవడం తప్పనిసరి. అలాగే పైలట్ కావాలన్నా ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదవాలి. ఫ్యాషన్ టెక్నాలజీ దిశగా అడుగులేయడానికీ గణిత నేపథ్యం ఉండాల్సిందే. ఎంపీసీ గ్రూపుతో ఇంటర్ పూర్తిచేసుకున్నవారు బీఎస్సీలో.. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కాంబినేషన్ ఎంచుకోవచ్చు లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, బిజినెస్ అనలిటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, జియాలజీ... ఇలా కొత్త సబ్జెక్టులూ తీసుకోవచ్చు. బీసీఏ, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, బీఎస్-ఎంఎస్, డీఎడ్, లా, డిజైన్, బీ ఫార్మసీ.. ఇలా ఎంచుకోవడానికి ఎన్నో ఆప్షన్లు ఉన్నాయి. ఎంపీసీ విద్యార్థితోనే కొన్ని ఉద్యోగాలూ ఉన్నాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో పలు మేటి ఉద్యోగాలకు ఇంటర్ ఎంపీసీతో పోటీ పడవచ్చు. ఆర్మీ, నేవీల్లో 10+2 టెక్ ఎంట్రీతో ఉచితంగా బీటెక్ పూర్తిచేసి, లెఫ్టినెంట్ హోదాతో ఉద్యోగాన్నీ చేసుకోవచ్చు. ఒకవేళ ఇంటర్‌లో మ్యాథ్స్‌పై ఆసక్తి తగ్గితే బీఏ, బీకాం, బీబీఏ, బీబీఎం, బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్, సీఏ, సీఎస్, సీఎంఏ...మొదలైనవాటిలోనూ చేరవచ్చు.

బైపీసీ: వైద్యం, అనుబంధ విభాగాల్లో సేవలు అందించడానికి ఇంటర్‌లో బయాలజీ (బోటనీ, జువాలజీ), ఫిజిక్స్, కెమిస్ట్రీ తప్పనిసరి. అలాగే బీఎస్సీ అగ్రి, బీఎస్సీ నర్సింగ్, కొన్ని పారామెడికల్ కోర్సుల్లో చేరడానికి బైపీసీ గ్రూపుతో ఇంటర్ పూర్తిచేయాలి. ఫిషరీ సైన్స్, ఆక్వా, మైక్రో బయాలజీ మొదలైనవాటికీ బైపీసీ తప్పనిసరి. వీరు ఫిజిక్స్ మినహాయించి ఇంటర్‌లో చదివిన సబ్జెక్టులతోనే బీఎస్సీలో చేరవచ్చు లేదా మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, ఫారెన్సిక్, జెనెటిక్స్, ఫోరెన్సిక్ సైన్స్...తదితర కొత్త సబ్జెక్టులను డిగ్రీలో ఎంచుకోవచ్చు. బైపీసీ విద్యార్థులు ఫార్మసీ, ఆప్టోమెట్రీ, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, డీఎడ్, లా, డిజైన్, హోటల్ మేనేజ్‌మెంట్.. తదితర కోర్సుల్లోనూ చేరవచ్చు. ఇంటర్ తర్వాత డిప్లొమా, బ్యాచిలర్ కోర్సులుచేసి సొంతంగా రాణించవచ్చు.

ఎంఈసీ: గణాంకం, వర్తక, వాణిజ్య రంగాల్లో రాణించాలనే తపన ఉన్నవారికి ఎంఈసీ మేటి కోర్సు. ఈ గ్రూపు విద్యార్థులకే అంటూ ప్రత్యేకమైన చదువులు ఏమీ లేనప్పటికీ సీఏ, సీఎంఏ, సీఎస్ కోర్సుల్లో రాణించడానికి ఎంఈసీ ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో మేనేజ్‌మెంట్ కోర్సులు చదవాలనుకునే వాళ్లూ ఎంఈసీని పరిగణనలోకి తీసుకోవచ్చు. బిజినెస్ అనలిస్ట్, స్టాటిస్టీషియన్, మార్కెట్ నిపుణులు...మొదలైన రంగాలకు మ్యాథ్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టుల నేపథ్యం ఉపయోగపడుతుంది. వీరు ఉన్నత విద్య (డిగ్రీ)లో భాగంగా మ్యాథ్స్, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుల కాంబినేషన్ ఎంచుకోవచ్చు లేదా బీబీఏ, బీబీఎం, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, డీఎడ్, లా, హోటల్ మేనేజ్‌మెంట్...కోర్సుల్లోనూ చేరిపోవచ్చు. ఎకనామిక్స్‌లో రాణిస్తే మ్యాథ్స్, సైన్స్ విద్యార్థులతో సమానంగా అవకాశాలు అందుకోవచ్చు.

సీఈసీ: ఎకనామిక్స్, కామర్స్ కలయికతో ఈ కోర్సులు చదివినవాళ్లు అకౌంటింగ్‌లో రాణించగలరు. వీరు భవిష్యత్తులో సీఏ, సీఎంఏ, సీఎస్, బీబీఏ, బీబీఎం, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సుల్లో చేరి ప్రయోజనం పొందవచ్చు. న్యాయవిద్య, టీచింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం స్టడీస్ అభ్యసించవచ్చు. బీఏ, ఇంటిగ్రేటెడ్ ఎంఏ, డీఎడ్, ఇంటిగ్రేటెడ్ బీఏఎడ్, ఇంటిగ్రేటెడ్ బీఏఎల్ఎల్‌బీ కోర్సులూ ఈ గ్రూపు విద్యార్థులకు అనువైనవే.

హెచ్ఈసీ: గ్రూప్స్, సివిల్స్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ సబ్జెక్టుల కాంబినేషన్ పనికొస్తుంది. వీరు ఇంటర్ తర్వాత బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్ వర్క్, ఆంత్రొపాలజీ, సైకాలజీ, జాగ్రఫీ, విదేశీ భాషలు... ఇలా నచ్చిన సబ్జెక్టులు ఎంచుకోవచ్చు. టూరిజం స్టడీస్, హోటల్ మేనేజ్‌మెంట్ వీరికి అనువైనవి. న్యాయవాద వృత్తి, బోధన రంగంలోనూ హెచ్ఈసీ వాళ్లు రాణించగలరు. అందువల్ల ఇంటర్ తర్వాత డీఎడ్ లేదా ఇంటిగ్రేటెడ్ బీఏబీఎడ్; బీఏ బీఎల్ కోర్సుల్లో చేరడానికి ప్రాధాన్యమివ్వవచ్చు. ఈ గ్రూపు విద్యార్థులు సెంట్రల్ వర్సిటీలు అందించే ఇంటిగ్రేటెడ్ ఎంఏ కోర్సుల్లో చేరితే మేటి అవకాశాలు దక్కుతాయి.

ఎంచుకోండిలా...

ఏ సబ్జెక్టుపై ఎక్కువ ఆసక్తికరంగా ఉంది, ఏ అంశాలను బాగా తెలుసుకోవడానికి ఇష్టపడుతున్నారు, ఏ సబ్జెక్టు ఆనందాన్నిస్తుంది, ఏ సబ్జెక్టును చాలా సౌకర్యవంతంగా భావిస్తున్నారో గుర్తించి, అటు వైపు మొగ్గు చూపవచ్చు.

కెరియర్ లక్ష్యం ఏమిటి? అందుకు ఏ కోర్సులు (సబ్జెక్టులు) చదవాలి. ఆ సబ్జెక్టులపై ఆసక్తి ఉందా/లేదా? విశ్లేషించుకోవాలి. సంబంధిత సబ్జెక్టులపై ఆసక్తి లేకపోతే లక్ష్యాన్ని మార్చుకోవాలి లేదా ఆ సబ్జెక్టుల్లో ప్రావీణ్యాన్ని పెంచుకోవడానికి ఉన్న అవకాశాలు పరిశీలించాలి.

- వైద్యులు కావాలనుకున్నవారికి బోటనీ, జువాలజీ అంటే ఇష్టం లేకపోతే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం. అందువల్ల ఏ మాత్రం ఇష్టంలేని సబ్జెక్టుల జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఆ సబ్జెక్టుల్లో పట్టు లేకపోయినప్పటికీ వాటిని నేర్చుకోవాలనే ఆసక్తి, తపన ఉంటే మాత్రం బైపీసీ గ్రూపు ఎంచుకోవచ్చు.
- మ్యాథ్స్, ఫిజిక్స్ రెండు సబ్జెక్టుల పైనా ఆసక్తి, ఎంతో కొంత ప్రావీణ్యం ఉన్నవారు ఇంటర్ ఎంపీసీ గ్రూపు ఎంచుకోవచ్చు.
- మొక్కలు, జంతువులు, వైద్యరంగం వీటిలో దేనిపై ఆసక్తి ఉన్నా బైపీసీ బాగు.
- అంకెలు, వర్తకరంగం, మదింపు... తదితర అంశాలు ఇష్టమైతే అకౌంట్స్ దిశగా అడుగులేయాలి.
- చరిత్ర, సమకాలీన సంఘటనల గురించి తెలుసుకోవాలనుకున్నవారు ఆర్ట్స్ కోర్సులు తీసుకోవాలి.

వృత్తులు/ కెరియర్ల ప్రకారం...

పైలట్: మ్యాథ్స్, ఫిజిక్స్‌తో ఇంటర్
లాయర్: ఇంటర్ అన్ని గ్రూపులూ
ఇంజినీర్: ఇంటర్ ఎంపీసీ
డాక్టర్: ఇంటర్ బైపీసీ
టీచర్: ఏ గ్రూపుతోనైనా ఇంటర్
చార్టర్డ్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీ: ఏ గ్రూపుతోనైనా ఇంటర్.

హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ హాస్పిటాలిటీ, డిజైన్, టూరిజం అండ్ ట్రావెల్, యానిమేషన్, బీబీఏ, బీబీఎం, ఇంటిగ్రేటెడ్ ఎంఏ, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, ఫైన్ ఆర్ట్స్...ఇలా పలు కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ అన్ని గ్రూపుల విద్యార్థులకూ సమాన అవకాశం ఉంది.

సీఏ, సీఎస్, సీఎంఏ.. ఇవి లక్ష్యంగా ఉన్నవాళ్లు.. ఎంపీసీ బదులు ఎంఈసీ లేదా సీఈసీ గ్రూపులో చేరడమే బాగు. వీటిలోని మ్యాథ్స్, ఎకనామిక్స్, కామర్స్ పాఠ్యాంశాలు సీఏ, సీఎస్, సీఎంఏ ఫౌండేషన్‌లో పనికొస్తాయి.

కాలేజీకి వెళ్లి ఇంటర్మీడియట్ చదవడం వీలుకానివాళ్లు నేషనల్ /స్టేట్ ఓపెన్ స్కూలింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరవచ్చు. రెగ్యులర్ విధానంలో ఉన్నట్లుగానే పలు సబ్జెక్టు కాంబినేషన్లు వీటిలోనూ అందుబాటులో ఉన్నాయి. వీటికి ఇంటర్‌తో సమాన గుర్తింపు లభిస్తోంది.

బెల్‌లో ఇంజినీర్ కొలువులు

బెంగళూరులోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్).. ట్రెయినీ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మొత్తం 205 పోస్టుల్లో ట్రెయినీ ఇంజినీర్‌వే 191 ఉన్నాయి. వీటిల్లో అన్‌రిజర్వుడ్‌కు 67, ఈడబ్ల్యూఎస్‌కు 27, ఓబీసీకి 57, ఎస్సీకి 24, ఎస్టీకి 16 కేటాయించారు. ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు 14 ఉంటే.. అన్‌రిజర్వుడ్‌కు 3, ఈడబ్ల్యూఎస్‌కు 7, ఓబీసీకి 3, ఎస్సీకి 1 ఉన్నాయి.

1) ట్రెయినీ ఇంజినీర్ పోస్టులకు సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి ఇంజినీరింగ్ బీఎస్సీ/ బీఈ/బీటెక్ పాసవ్వాలి. 28 ఏళ్లు మించకూడదు.

2) ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టుకు సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి ఇంజినీరింగ్ బీఎస్సీ/బీఈ/బీటెక్ పాసవ్వాలి. వయసు 32 ఏళ్లు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ, ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది.

ప్రాజెక్టు ఇంజినీర్లను మొదట్లో మూడేళ్ల కాలానికి తీసుకున్నప్పటికీ ప్రాజెక్టు అవసరాలను, వ్యక్తిగత నైపుణ్యాన్ని బట్టి మరో ఏడాది పొడిగిస్తారు. మొదటి ఏడాది నెలకు రూ.40,000, రెండో ఏడాది రూ.45,000, మూడో ఏడాది రూ.50,000, నాలుగో ఏడాది రూ.55,000 వేతనంగా చెల్లిస్తారు.

ట్రెయినీ ఇంజినీర్లను రెండేళ్ల కాలానికి తీసుకున్నప్పటికీ మరో ఏడాది పొడిగిస్తారు. వీరికి మొదటి ఏడాది నెలకు రూ.30,000, రెండో ఏడాది రూ.35,000, మూడో ఏడాది రూ.40,000 చెల్లిస్తారు. ఈ వేతనానికి అదనంగా మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం, యూనిఫామ్స్, స్టిచింగ్ చార్జెస్, షూటవేర్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.12,000 చెల్లిస్తారు. గతంలో మూడేళ్లు ట్రెయినీ ఇంజినీర్‌గా బెల్‌లో పనిచేసి. ప్రాజెక్టు ఇంజినీర్‌గా ఎంపికైనవారికి మొదటి ఏడాది నెలకు రూ.45,000 చెల్లిస్తారు. రెండో ఏడాది రూ.50,000, మూడో ఏడాది రూ.55,000 చెల్లిస్తారు.

జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 55 శాతం మార్కులతో ఇంజినీరింగ్ పాసవ్వాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు పాసయితే సరిపోతుంది. వార్షిక పరీక్షలు పాసైన తర్వాత పొందిన ఉద్యోగానుభవాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. కోర్సులో భాగంగా పొందిన పని అనుభవాన్ని లెక్కలోకి తీసుకోరు. ఉద్యోగం చేస్తోన్న అభ్యర్థులు.. గతంలో చేసిన ఉద్యోగం, పనిచేసిన కాలానికి సంబంధించిన వివరాలను తెలుపుతూ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి.

దరఖాస్తు ఫీజు: జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు.. ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టుకు రూ.472. ట్రెయినీ ఇంజినీర్‌కు రూ.177.
దరఖాస్తుకు చివరి తేదీ: 24.06.2023
వెబ్‌సైట్: http://bel-india.in/

ఎంపిక ఎలా?

రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన అర్హతలున్న అభ్యర్థులను రాత పరీక్షకు ఎంపికచేస్తారు. దీనికి 85 మార్కులు ఉంటాయి. ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టుకు జరిపే రాత పరీక్షలో.. జనరల్ ఎబిలిటీ, సబ్జెక్టుకు సంబంధించిన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి రెండున్నర గంటలు. ట్రెయినీ ఇంజినీర్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్, కంప్యూటర్ నాలెడ్జ్ అండ్ రీజనింగ్, టెక్నికల్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు అడుగుతారు. వ్యవధి రెండున్నర గంటలు. దీంట్లో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూను నిర్వహిస్తారు. దీనికి 15 మార్కులు ఉంటాయి.

1:5 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలుస్తారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలో జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 35 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 30 శాతం మార్కులు సాధించాలి. రాత పరీక్ష, ఇంటర్వ్యూలను బెంగళూరులో నిర్వహిస్తారు.

బీసీఏ..బీబీఏల్లో ఏది మేలు?

ఇంటర్ సీఈసీ రెండో సంవత్సరం చదువుతున్నాను. తర్వాత బీసీఏ/ బీబీఏల్లో ఏ డిగ్రీ చేస్తే ఉద్యోగావకాశాలు బాగుంటాయి?
– ఎన్.వినీత్



ఇంటర్ సీఈసీ చదివినవారు సాధారణంగా బీకామ్‌లో చేరి, సమాంతరంగా సీఏ లాంటి కోర్సులు చదివే పయత్నం చేస్తారు. బీసీఏ చదవాలంటే ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్ చదివి ఉండటం శ్రేయస్కరం. మీరు ఇంటర్‌లో మ్యాథ్స్ చదవలేదు కాబట్టి బీసీఏలో చేరాలనుకుంటే మాత్రం రెండు సంవత్సరాల ఇంటర్ మ్యాథ్స్‌ని పూర్తిగా నేర్చుకోండి. ఇప్పుడు బీకాంలో కూడా కంప్యూటర్స్, బిజినెస్ అనలిటిక్స్, డేటా సైన్స్ లాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీకు ఆసక్తి ఉంటే ఆ కోర్సుల గురించి కూడా ఆలోచించండి. కానీ మీరు బీసీఏ చదివినా, బీకాం కంప్యూటర్స్ చదివినా, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివినవారితో పోటీ పడవలసి ఉంటుంది.

బీబీఏ విషయానికొస్తే, కామర్స్ చదివినవారికి బీకాం తరువాత ఉన్న మరో ముఖ్యమైన అవకాశం ఇది. బీబీఏలో కూడా బిజినెస్ అనలిటిక్స్, రిటైలింగ్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ బిజినెస్, టూరిజం, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ లాంటి స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఇక ఉద్యోగావకాశాల విషయానికొస్తే.. బీకాం, బీసీఏలు రెండింటికీ ఉద్యోగావకాశాలు ఎక్కువగానే ఉంటాయి.

ముందుగా చెప్పినట్లు, బీసీఏ చదివినవారు ఇంజినీరింగ్ చదివినవారితో పోటీ పడవలసి ఉంటుంది. చదివిన డిగ్రీ పైనే కాకుండా, మీ విషయ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్‌పర్సనల్ రిలేషన్స్ లాంటి చాలా అంశాలపై ఉద్యోగ సాధన ఆధారపడి ఉంటుంది. మెరుగైన అవకాశాల కోసం డిగ్రీ తరువాత ఎంబీఏ/ ఎంసీఏ చేసే ప్రయత్నం కూడా చేయండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విశాఖపట్నం, హైదరాబాద్‌లలో

వీడియో మేకింగ్/ ఎడిటింగ్
సంస్థ: స్టూడియో 18 న్యూస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 13
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/004fba

వర్క్ ఫ్రమ్ హోమ్

స్టార్టప్ ఆంత్రప్రెన్యూర్‌షిప్
సంస్థ: పెరిస్ట్ వెంచర్స్
స్టైపెండ్: నెలకు రూ.25,000
దరఖాస్తు గడువు: జూన్ 23
అర్హతలు: అమెరికన్ ఇంగ్లిష్‌లో నైపుణ్యం
internshala.com/i/fb2296

అప్లైడ్ ఏఐ (ఓపెన్ ఏఐ)
సంస్థ: పెరిస్ట్ వెంచర్స్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జూన్ 23
అర్హతలు: అప్లైడ్ ఏఐ (ఓపెన్ ఏఐ) నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/d74a0e

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: మార్క్ గ్విలియం
స్టైపెండ్: నెలకు రూ.3,500
దరఖాస్తు గడువు: జూన్ 23
అర్హతలు: కేన్వా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, వీడియోస్ మేకింగ్, యూట్యూబ్ యాడ్